నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 07 మే 2024 పేజీలు 9

## వైసీపీని సాగనంపుదాం-సినీ నటులు నారా రోహిత్, రఘు

నందిగామ, మే 6, మేజర్ న్యూస్:గడచిన ఐదు సంవత్సరాల్లో వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి, సంక్షేమాన్ని అభివృద్ధిని అందించే కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ప్రముఖ సినీ నటులు నారా రోహిత్,



రఘు లు పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు లో బిజెపి, జనసేన పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య, కేసినేని వెంకట తో కలిసి వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సినీ నటులు ఎన్నికల ప్రచారంలో రావడంతో కార్యకర్తలు నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని నిలిపింది. ప్రచార రథంపై అభిమానం చేస్తూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను అసమర్థపాలనను ఎండగడుతూ, చంద్రబాబు సారధ్యంలోని కోటమ్మ ప్రభుత్వం ఏర్పడితే తరువాయి 2లో..

# పగటి వేషగాళ్ళు తిరుగుతున్నారు!

### వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్

విజయవాడ పశ్చిమ,మేజర్న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా 54వ డివిజన్.కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో ఈరోజు వించిపేట గాంధీ బొమ్మ సెంటర్ ఆరు పంపులు బాయ్



వీధుల నుండి కొండప్రాంతాల్లో ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం చూసి ఫ్యాన్ గుర్తుకుఓటు వేయాలని- మనసారా అభ్యర్థించారు ప్రతి గడపకు వెళుతుంటే ఆసిఫ్ని మహిళలు వృద్ధులు ఆశీర్వదించి హారతులు ఇస్తూ సన్మానాలు చేశారు.ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ పగటి వేషగాళ్ళు విజయవాడ పశ్చిమ లోనే తిరుగుతున్నారు.ఎన్నికలు దగ్గర పడేకొద్దీ పశ్చిమనియోజకవర్గంపైకి పెత్తందారల ముఠా ఒక్కొక్కటిగా దండయాత్ర చేస్తోంది- బ్యాంకులను మోసం చేసికొల్లగొట్టినడబ్బుమూటలతో వచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు వారు ఎంత దిగజారిపోయారంటే ప్రజలను ఓటు వేయండి అని కోరడం లేదు. మీరు డబ్బులు తీసుకుని ఓటు వేయకుండా ఇంట్లోఉండండిఅనిచెబుతున్నారు. ఇది ప్రజల హక్కులను కాలరాయడమే. రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడవటమే.- ప్రజలు కూడా ఆలోచించాలి.. ఇవాళ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కునే కాలరాస్తున్న ఈ పెత్తందారులు రేపు మన కర్మ బాగాలేక గెలిస్తే మనకు ఏ ఒక్కహక్కుఅయినఉంటుందా?- ఒక సామాన్యుడినైన ఆసిఫ్ ను ఎదుర్కోలేక ప్రజల ఓటు హక్కునే హరిస్తారా? ఎందుకు తరువాయి 2లో..

### రాష్ట్ర భవిష్యత్తు కోసం

# వైసీపీని వీడుతున్న నాయకులు

- తొందరల్లోనే ఆ పార్టీ ఖాళీ అవుతుంది
- టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- వైసిపి నుంచి టిడిపి లోకి కొనసాగుతున్న వలసలు
- మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి అధికార ప్రతినిధి ఏలేశ్వరపు జగన్మోహన్ రాజు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన శివనాథ్
- చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న జగన్మోహన్ రాజు

విజయవాడ: రాష్ట్ర ప్రజల్లోనే కాదు...వైసిపి నాయకులు కార్యకర్తల్లో కూడా రాష్ట్రాభివృద్ధి జరగాలనే ఆకాంక్ష బాగా పెరిగింది. ఆ అభివృద్ధి చంద్రబాబు వల్లే సాధ్యమని



నమ్ముతున్నారు. అందుకే ఎన్టీఆర్ జిల్లాలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ వీడి టిడిపిలో వస్తున్నారని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ తరువాయి 2లో..



## ప్రభుత్వ మద్యం దుకాణాల ఆకస్మిక తనిఖీ

8లో..

### సాయి ధరమ్ తేజ్ పై

## రాళ్ల దాడి కేసులేవి జగన్?



4లో..



7లో..

## తూర్పు లో ఒక్కసారి అవకాశం ఇవ్వండి

# టీడీపీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు!

### బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 59వ డివిజన్ రామ నగర్ కాలని నుండి సింగ్ నగర్ డాబా కొట్లు వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి లిబొండా ఉమామహేశ్వరరావు రోడ్ షో ద్వారా ఈ ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని, చంద్రబాబునాయుడు గారు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ గారు నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక



రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది అని,దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు 20 రూపాయలు పైనే పెంచారన్నారు.తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు కి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అన్నారు.నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారని తెలిపారు.చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసినది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాలలోనే బట్టబయలైందన్నారు.ఈరోజు తరువాయి 2లో..

### సూపర్-6 పథకాలతో

# సంక్షేమం పరుగులు

- కేశినేని వెంకట్
- పశ్చిమంలో భారీ బైక్ ర్యాలీ
- ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సుజనా
- కాసేపు బుల్లెట్ నడిపి క్యాడర్ ఉత్సాహం నింపిన సుజనా



6లో..

### ఐఏఎస్ చదువుకుని ఇంతలా

# దిగజారాలా పీవీ రమేష్?

### మాజీ మంత్రి పేర్ని నాని

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఐఏఎస్ చదువుకుని ఇంతలా దిగజారాలా పీవీ రమేష్ అని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్కు మీ పొలానికి సంబంధం ఏంటి అని మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. సోమవారం విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని మాటాడుతూ ఐఏఎస్ చదువుకుని ఇంతలా దిగజారాలా పీవీ రమేష్ అని అన్నారు. చంద్రబాబు పంచన చేరి జగన్ పై విషం చిమ్ముతారా అని అన్నారు. విన్నకోట గ్రామం లో 25 మంది రైతులు కలిసి



ఓ చెరువును ఏర్పాటు చేసుకున్నారు. అందులో పీవీ రమేష్ తండ్రి కీ భూమి ఉంది. గాలంకి నాగేంద్ర అనే వ్యక్తికి, రమేష్కు కోర్టులో కేసులు నడుస్తున్నాయి.పీవీ రమేష్ తనకున్న భూమికంటే అదనంగా లీజు పొందుతున్నారని ఆరోపణ ఉంది అన్నారు. దీనికోసమే జనవరి నెలలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు అక్కడ విచారణ నిర్వహించారు అన్నారు. ఆ వివాదం తేల్చడం కోసమే మూడు నెలలుగా చెరువును కాళీ చేయిస్తున్నారు అని పోలింగ్ అయిన తర్వాత వచ్చి సర్వే చేస్తామని రైతులకు, మీ గుమస్తాకి సమాచారం అందించారు. ఇందులో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్కి తరువాయి 2లో..

# కృష్ణ విశ్వవిద్యాలయం సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి

## సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పరిశీలించారు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం కృష్ణ విశ్వవిద్యాలయం సందర్శించారు. సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా అక్కడ ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రం



ఏర్పాట్లు పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల నుండి కౌంటింగ్ హాల్ కు కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లకు వేరువేరు మార్గాలు ఏర్పాటు చేస్తూ బ్యారికేడింగ్ చేయించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఈవీఎంలు కౌంటింగ్ కేంద్రానికి తరలించి



భద్రపరుచుటకు ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలతో వచ్చే వాహనాలకు అవసరమగు పార్కింగ్ స్థలాలు, వాటిని చదును చేసే పనులు పరిశీలించారు. పామర్రు, పెడన నియోజక వర్గాలకు సంబంధించి విశ్వవిద్యాలయం భవనాలకు పడమర వైపు పార్కింగ్ ఏర్పాట్లు, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గం ప్రధాన భవనాల ఎదుట గల ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు కలెక్టర్ పరిశీలించి మెరక పనులు, చదును చేసే పనులు కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్షం వచ్చినప్పటికీ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వాహనాల రాకపోకలకు రహదారుల ఏర్పాటు పనులు పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాల్లో అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి, వాహన చోదకులకు మంచినీరు ఆహారం సరఫరా, మొబైల్ టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. కృష్ణ విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ప్రహరీ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె. శోభన్ బాబు, సైట్ ఇంజనీర్ కు సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఎస్పి జి వెంకటేశ్వరరావు, డిఆర్వో కే. చంద్రశేఖర రావు, పామర్రు, అవనిగడ్డ రిటర్నింగ్ అధికారులు శ్రీదేవి, బాలసుబ్రమణ్యం, ఏడి సర్వే మనీషా త్రిపాటి, పంచాయతీరాజ్ ఎస్ ఇ విజయ కుమారి, సి పి డి సి ఎల్ ఈఈ భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిపిఓ నాగేశ్వర నాయక్, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జనసేన టిడిపి ఇంటింటి ప్రచారంలో దాసరి సత్యం

పెడన ,మేజర్ న్యూస్‌బీ రాబోయే ఎన్నికలలో తమ ఓటును ఎలా వినియోగించుకోవాలి అనేదానిపై బొమ్మ ఈవింగు మిషన్ తో ఇంటింటికి ప్రచారం చేస్తూ టిడిపి జనసేన అభ్యర్థులను అఖండ మెజారిటీతో



గెలిపించాలని కోరమని నియోజకవర్గ జనసేన నాయకులు దాసరి సత్యనారాయణ తెలిపారు .ఈ మేరకు మండల పరిధి బల్లిపర్రు గ్రామపంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటును ఎలా వినియోగించుకోవాలో చెబుతూ ఎమ్మెల్యే ఓటు సైకిల్ గుర్తుపై ఎంపీ ఓటు గ్లాస్ గుర్తుపై వేసి కాగిత బాలశౌరి లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరామన్నారు . ఈ సందర్భంగా పెడన నియోజకవర్గం బల్లిపర్రు పంచాయితీ బల్లిపర్రు గ్రామం లో జనసేన , తెలుగుదేశం శ్రేణులు ఇంటింటికీ ప్రచారం చేస్తూ,బాలశౌరి క్రమసంఖ్య 6 - గాజు గ్లాసు పై మొదటి వోటు , అలాగే పెడన అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థిగా కాగిత కృష్ణ ప్రసాద్ క్రమసంఖ్య 3 - సైకిల్ గుర్తుపై వేసి ఘన విజయం అందించాల్సిందిగా అభ్యర్థించడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెడన మండలం అధ్యక్షులు వుచ వెంకయ్య ,జనసేన పార్టీ పెడన మండలం ఉపాధ్యక్షులు చీర్ల నవీన్ కృష్ణ , గ్రామ అధ్యక్షులు బావిరెడ్డి రవి ,బల్లిపరు గ్రామ సర్పంచ్ జోగి వెంకటరమణ , మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పు కాపు నాయకులతో ఆత్మీయ సమ్మేళనం

## టీడీపీ నుండి భారీ చేరికలు

విజయవాడ తూర్పు,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక తూర్పు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్



ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ అబ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు. ఆదివారం కృష్ణలంక నక్షత్ర హొటల్ నందు 22వ డివిజన్,కి చెందిన టీడీపీ కి చెందిన జి అన్నవరం ఫెండ్స్ సర్కిల్ 100 కుటుంబాలు తూర్పు కాపులు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులే పార్టీ లొకి చేరగా వారందిరకి అవినాష్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.అదేవిధంగా మైనారిటీ సోదరులు కరిముల్లా ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు అవినాష్ నాయకత్వంలో వైఎస్ఆర్సిపి లో జాయిన్ ఐయ్యారు.ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం తూర్పు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి రాజకీయంగా, సామాజికంగా ఉన్నత స్థాయి కల్పించామని, నాడు స్వర్గీయ దేవినేని నెహ్రూ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఉన్న తూర్పు కాపు సోదరులు అందరూ వెన్నంటే నడిచారని నేడు ఆయన తనయుడిగా మీరంతా నాకు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మీ మద్దతు ఇలాగే ఉండాలని మీకు ఏ అవసరం వచ్చిన తాను అండగా ఉంటామని అవినాష్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ తటిపార్తి కొండారెడ్డి మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉదయభాను చరిత్ర సృష్టించ బోతున్నారు

**-ఉదయభాను కి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు**
**-ఈ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఏంటో చేసి చూపించారు**
**-మరోసారి ఉదయభాను ని ఆశీర్వదించండి: రాఘువేంద్ర**

జగ్గయ్యపేట, మే 6, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో ఉదయభాను చరిత్ర సృష్టించబోతున్నారని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర అన్నారు. పట్టణంలోని 11వ వార్డు దుర్గాపురం లో ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజయాన్ని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియపరచి, నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయభాను చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా రాఘువేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల నిధులతో ఉదయభాను నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. తిరిగి ఈ ఎన్నికలలో అఖండ మెజార్టీతో ఉదయభాను విజయాన్ని అందుకోబోతున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా ఉదయభాను ని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# జగనన్న పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

## ప్రసాద్ బాబు

జగ్గయ్యపేట,మే 6, పట్టణంలోని, 17వ వార్డుకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీని వీడి యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రసాద్ బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా



ఆహ్వానించారు.గుంజ నాగ గోపి, బత్తుల నరసింహారావు, గుంజ వెంకటేశ్వర్లు, ప్రసాదపుపాటి గోపి, మల్లేష్, తమ్మిశెట్టి గోపి తదితరులు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పాలనను చూసి పలువురు టిడిపి నుంచి వైసీపీలోకి చేరుతున్నారని రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం లభిస్తుందని ప్రసాద్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలి రెండు రోజుల్లో 9680 పోస్టల్ బ్యాలెట్ల వినియోగం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణాజిల్లాలో తొలి రెండు రోజుల్లో 9680 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో పాల్గొన్నారని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. తొలి రోజు 3361 మంది, 2వ రోజు 6319 మంది ఫెసిలిటేషన్ సెంటర్లకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారన్నారు. గన్నవరంలో 901, గుడివాడలో 1565, పెడనలో 812, మచిలీపట్నంలో 2100, అవనిగడ్డలో 2079, పామర్రులో 1016, పెనమలూరులో 1207 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారని తెలిపారు.



## ఘనంగా సహాయ ఫౌండేషన్ అవిర్భావ దినోత్సవ వేడుకలు

మచిలీపట్నం,మేజర్‌న్యూస్ : సోమవారం సహాయ ఫౌండేషన్ కార్యాలయంలో సహాయ ఫౌండేషన్ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా సహాయ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రముఖ ప్రజాసేవకులు గాజుల సాంబయ్య నాయుడు



ప్రారభించారు. అనంతరం సహాయ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థుల మద్యన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్ ఉస్మాన్ బాషా, ఉపాధ్యక్ష్యులు మామిడి ప్రసాద్, మట్టా రాధాకృష్ణ మూర్తి, రౌతుల ప్రసాద్, కాగిత సాంబశివరావు, తాత సాయిరాం, కోన వెంకటేశ్వరమ్మ, నూర్జహాన్, విన్నకోట సంధ్య, అజ్మతున్నిసా బేగం, అల్లాడ శ్యామల, తోట విజయకుమారి, బట్ట దుర్గ శంకర్, సుమంత్, నందం నాని తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కావాలంటే వైసిపి నీ గెలిపించాలి దేవినేని సుధీర

విజయవాడ కృష్ణలంక,మేజర్‌న్యూస్ : రాష్టం లో సంక్షేమ పాలన కావాలంటే మళ్ళీ వైసీపీ ని గెలిపించాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సతీమణి సుధీర కోరారు.సోమవారం



ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 5 వ డివిజన్, సున్నంబట్టీల సెంటర్ ప్రాంతాలలో దేవినేని సుధీర వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యం లో వైసిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్ది పనులు ప్రజల లోకి తీసుకెళ్ళి వివరించారు. తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి అవినాష్ కు ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ హాయంలోనే విజయవాడ అభివృద్ధి

### 19వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ

విజయవాడ నగరం అభివృద్ధి చంద్రబాబునాయు హాయంలోనే జరిగిందని, వైఎస్సార్సీపీ హాయంలో విజయవాడలో జరిగిన అభివృద్ధి శూన్యమని కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు.సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ అమెరికన్ హాస్పటల్ ఏరియాలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ క్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ విజయవాడ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హాయం లోనే జరిగిందని చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే విజయవాడ అభివృద్ధికి. ప్రత్యేకంగా నిధులు కేటాయింపులు చేశారని వివరించారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఫీడర్ రోడ్డు నిర్మాణం, టవర్ లైన్ రోడ్డు నిర్మాణం,



క్రీస్తురాజపురం ప్రధాన రహదారి, వంట కాలువ రోడ్డు నిర్మాణం, బెంజ్సర్కిల్ ఫ్లైవోవర్ నిర్మాణం ఇలా విజయవాడ నగరంలోని ఏ ప్రధాన అభివృద్ధి చూసినా టీడీపీ హాయంలోనే జరిగిందని చెప్పారు. కార్పోరేషన్లోని ఉద్యోగులకు ప్రతి నెలా 1వ తేది జీతాలు అందుతున్నాయంటే అందుకు కారణం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కార్పోరేషన్లోని ఉద్యోగులకు జీతాలకు కార్పోరేషన్ ఖజానా నుంచి కాకుండా 010 పద్దు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ నుంచి వారి జీతాలు అందేలా ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. అందువల్లనే కార్పోరేషన్ ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు సకాలంలో అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలనలో విజయవాడ నగరానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అందువల్లనే చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధిని అంతా తామే చేశామని వైఎస్సార్సీఈ నాయకులు చెప్పుకుంటున్నారని అన్నారు. నగర ప్రజలకు వాస్తవాలు అన్ని తెల్సునని అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేస్తున్న వైఎస్సార్సీపీకి ఓడించడానికి ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని గద్దె అనురాధ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఫిరోజ్, దేవరాజుగట్టు కోటేశ్వరరావు, టి., మహేష్, కె.రవి, డి. రమేష్, వై. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ధరమ్ తేజ్ పై రాళ్ళ దాడి కేసులేవి జగన్?

### -జగన్ కి గులకరాయి తగిలితేనే హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు
### -5వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు ,మేజర్న్యూస్: సుప్రీంహీరో సాయి ధరమ్ తేజ్ పై రాళ్ళ దాడి జరిగినా పోలీసుల్లో ఏమాత్రం స్పందన లేదని జనసేన, బీజేపీ



బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ అన్నారు. జగన్ కి గులకరాయి తగిలితేనే హత్యయత్నం కేసు నమోదు చేసి



పోలీసులు హడావుడిచేశారన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ, కల్వరి స్కూల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ బస్సుయాత్ర చేస్తున్న వైఎస్.జగన్మోహ రెడ్డిపై గులకరాయితో దాడి చేశాడని మైనర్ అయిన బీసీ బిడ్డపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారని, ఎన్నికల ప్రచారం చేస్తున్న సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్పై రాళ్ళతో దాడి చేస్తే మాత్రం ఏ విధమైన కేసులు లేవన్నారు. ఈ విషయంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సాయి ధరమ్ తేజ్ పై రాయి దాడి దృశ్యాలు సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయన్నారు. అయినా పోలీసులు ఏవిధమైన కేసులు



నమోదు చేయలేదన్నారు. అందుకే డీజీపీని బదిలీ చేశారని, మరికొంత మంది పోలీసులను బదిలీ చేయాల్సిఉందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి నుంచి వైఎస్సార్సీపీలో కింది స్థాయి వరకు ఉన్న కార్యకర్తలు సంస్కారహీనులు అని అన్నారు. కొండపై ఇళ్ళు నిర్మాణం చేసుకుంటున్న వారి దగ్గర నుంచి బలవంతంగా రూ.40 నుంచి రూ. 50 వేలు డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా కేశినేని శివనాథ్ను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందిపాటి దేవానంద్, ముమ్మనేని ప్రసాద్, అల్లిబిల్లి రామకృష్ణ, జాస్తి సతీష్, గుత్తికొండ కృష్ణమోహన్, తాడి బాబూరావు, కోడూరు సుబ్రమణ్యం, షేక్. ఫరీష్, బండి కోమలి, రామకృష్ణ, దట్టెం దుర్గాప్రసాద్, పాలవలస కోటేశ్వరరావు, పి.శివ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న హామీలపై ప్రజల్లో విశ్వసనీయత: ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, మే 6, మేజర్ న్యూస్: ఎన్నికలలో ప్రచారంలో భాగంగా సోమవారం నాడు కాసర బాద్, ఉస్తే పల్లి గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోకే ప్రజల విశ్వసనీయత ఉందన్నారు.చంద్రబాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మరు .జగనన్న పాలనలో.... మీ కుటుంబానికి ఎంత మంచి జరిగిందో చూడండి



అన్నారు.చంద్రబాబు హయాంలో మీ కుటుంబానికి ఏం జరిగిందో ఆలోచించండి ఎవరు మంచి చేశారో వారినే ఆశీర్వదించండి.జగనన్న పాలనలో మీ ఇంటికి వచ్చి వాలంటీర్లు సేవలు అందించారు.చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ల చుట్టూ మీరు తిరిగారా అని ప్రశ్నించారుజగనన్న హయాంలో మీ గ్రామంలో ఎంత మందికి ఇళ్ల పట్టాలు వచ్చాయో చూడండి.జగనన్న కాలనీలలో ఎన్ని ఇళ్ళు కడుతున్నారో చూడాలన్నారు.చంద్రబాబు నాయుడు మీ గ్రామంలో.... ఏమైనా ఇళ్ల పట్టాలు ఇచ్చాడా.... ఆలోచించండి.... తెలుగుదేశం పార్టీ మీకు, మీ కుటుంబాలకు మీకు చేసిన మేలు ఏంటో చూడండి అన్నారు.ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి జగనన్నను గెలిపించండిమరొకసారి సుపరిపాలనను కొనసాగించండి అంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

# ల్యాండ్ టైటిల్ యాక్టు తెచ్చిందే కూటమే

### విజయవాడ యంపి,కేశినేని శ్రీనివాస్ (నాని)

విజయవాడ కృష్ణలంక్,మేజర్న్యూస్: అభివృద్ధి, సంక్షేమం కొనసాగించేందుకు మళ్ళీ వైసిపి ప్రభుత్వం ను గెలిపించి జగన్ ను ముఖ్య మంత్రి చేయాలని విజయ వాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని కోరారు. సోమవారం తూర్పు నియోజక వర్గం 16 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను తమ కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం కేశినేని మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేసిన అవినాష్ అని ఆయన కొనియాడారు.జగన్ అండతోనే అభివృద్ధికి పునాదులు వేశాడు.రు.670 కోట్ల తో అభివృద్ధి చేయడమే కాకుండా, జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పథకం ప్రజలకు చెరువ చేసాన యువ నాయకుడు అవినాష్ అన్నారు.తూర్పు నియోజక వర్గ0లో అభివృద్ధి సంక్షేమాన్ని అవినాష్ పరిచయం చేశాడు.ప్రజా జీవితం ఎలా ఉంటుందో లోకేష్ కు తెలుసా ,రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న టిడిపి నేతల ను ఓటు తో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.నీతి అయోగు ప్రవేశ పెట్టిన చట్టం అని టిడిపి నేతలు తెలుసుకోవాలి.ల్యాండ్ టైటిల్ ఆక్ట్ అనే గొప్ప చట్టం అని ఆ అసెంబ్లీ సాక్షిగా టీడీపీ నేతలు అన్నారు.ల్యాండ్ టైటిల్ ఆక్ట్ అనేది ప్రవేశ పెట్టింది మీ కూటమి పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు.ఎన్టీఆర్ పెట్టిన పార్టీలో లోకేష్ లాంటి అసమర్థులు ఉండడం బాధాకరం అన్నారు.

## అమరావతి రాజధానికై చంద్రబాబును గెలిపించుకోవాలి గద్దె రాజేష్

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : తెదేపా, జనసేన, బి.జె.పి పార్టీలు బలపరిచిన కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరుతూ సోమవారం 13వ డివిజన్ కృష్ణానగర్ శ్రీదేవి అపార్ట్మెంట్ ఏరియాలలో యువ నాయకులు గద్దె రాజేష్, గద్దె హేమాన్షు




ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలిసి రాష్ట్ర భవిష్యత్తు కోసం, అమరావతి రాజధానిగా కొనసాగేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయవాడ అభివృద్ధి చెందిందని వైకాపా పాలనలో విజయవాడ నగరం మురికి కూపంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గద్దె రామమోహన్, కేశినేని శివనాథ్ ను గెలిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, రామాయణపు కోటి, సత్యనారాయణ, లోకేశ్వరావు, కొర్రపాటి శ్రీను, కమ్మిల రాజేశ్వరి, నూతి శ్రీను, వేములపల్లి శ్రీను, శొంఠి సాయిలక్ష్మి, ముమ్మనేని మానస, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు తాడేపల్లి ఎన్నికల ప్రచారంలో కృష్ణ ప్రసాద్

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :మండల పరిధి కొత్తూరు తాడేపల్లి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలవరం నియోజకవర్గం ఎన్డిఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అపూర్వమైన ఆదరణ చూపి, అత్మీయ స్వాగతం పలికగా, మహిళలు హారతులు పట్టి అశీర్వదించారు.ప్రచార రథం పై నుండి ప్రజలనుద్దేశించి వసంత మాట్లాడుతూబటన్ లు నొక్కడం తప్ప,సంక్షేమం గురించి తెలియని వ్యక్తి , ప్రజా వ్యతిరేక పరిపాలన సాగించిన జగన్మోహనరెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 13 న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తులపై ఓట్ల వేసి,మరోసారి ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ), తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబునాయుడు ఉద్యోగాలు ఇస్తే... జగన్ కంపెనీలను తరిమేస్తున్నాడు

## 2వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె రాజేష్, గద్దె క్రాంతి

విజయవాడ తూర్పు ,మేజర్న్యూస్: నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రానికి కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించాడని, జగన్ పాలనలో కంపెనీలు పొరుగురాష్ట్రాలకు తరలివెళుతున్నాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తనయులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్ మాచవరం మసీద్ రోడ్డులో సోమవారం ఉదయం గద్దె రామమోహన్ తనయులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబు నాయుడు





అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్ధిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ సందర్భంగా గద్దె రాజేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వివిధ దేశాల్లోని ప్రముఖ కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చేసి ఇక్కడ కంపెనీలు పెట్టి యువతకు ఉద్యోగాలు కల్పించాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయితే మరిన్ని కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చి కంపెనీలు స్థాపించడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కాని ఎన్నికల్లో వైఎస్. జగన్మోహన్రెడ్డి గెలవడం, అసర్థత పాలన, అనాలోచిన నిర్ణయాల వల్ల ఉన్న చంద్రబాబునాయుడు పాలనలో స్థాపించిన కంపెనీలు అన్ని పోరుగు రాష్ట్రాలకు తరలివెళుతున్నాయని చెప్పారు. గద్దె క్రాంతి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించ డంతో పాటుగా యువతలో నైపుణ్యాలు పెంచ డానికి చంద్రబాబు నాయుడు స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేశాడని చెప్పారు. ఆ సెంటర్లల్లో శిక్షణ పొందిన ఎంతో మంది యువత నేడు విదేశాల్లో మంచి కంపెనీల్లో లక్షల్లో జీతాలు తీసుకుంటు న్నారని చెప్పారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణప్రసాద్, ఎలిశల సురేష్ బాబు, పి.నాగుల్ మీరా, పర్వతనేని రత్నశ్రీ, తుమ్మపూడి శ్యామ్ కుమార్, బోయిన రవిశంకర్ తదితరులు ఉన్నారు.

# మంచి రోజులు రాబోతున్నాయి..

**-నగర నిర్మాణ రంగం మళ్లీ పుంజుకుంటుంది**
**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-బిల్డర్స్ అండ్ కాంట్రాక్టర్స్, వర్కర్స్ సమావేశం**
**-ఈ సమావేశానికి సుజనా చౌదరితో కలిసి పాల్గొన్న కేశినేని శివనాథ్**
**-చంద్రబాబు నాయకత్వంలో నిర్మాణ రంగ అభివృద్ధికి కృషి**
**-నారెడ్కో, క్రెడాయి, బాయి అసోసియేషన్స్ కు అండగా వుంటా**

విజయవాడ : నగర నిర్మాణ రంగం గత కొన్నేళ్లుగా చతికిలపడింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగానే విజయవాడ నగర నిర్మాణ రంగం మళ్లీ పుంజుకుంటుంది. వాణిజ్య, ఆటోమొబైల్ , నిర్మాణ రంగాలకు కేంద్రమైన విజయవాడకి మంచి రోజులు రాబోతున్నాయని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ బిల్డర్స్ కాంట్రాక్టర్స్ మరియు బిల్డింగ్ వర్కర్స్ జాయింట్ సమావేశం భవానీపురంలోని ఎస్.కన్వేన్షన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా కేశినేని శివనాథ్ ...సుజనా చౌదరితో కలిసి పాల్గొన్నారు. తనారెడ్కో, క్రెడాయి, బాయి అసోసియేషన్స్ సభ్యులు తమ సమస్యలను వినతిపత్రంగా కేశినేని శివనాథ్ కి అందజేశారు.

ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా ఎక్కడ విలువైన భూమి కనిపించినా కబ్జాకి గురి అవుతుందన్నారు. జగన్ విజయవాడలో ఖాళీ స్థలాలు లేకపోవటంతో వైజాగ్ మీద ఫోకస్ పెట్టాడు..లేకపోతే విజయవాడ బిల్డర్స్ ఇంకా ఇబ్బందులు పడేవారని తెలిపారు. అమరావతి నిర్మాణం నిలిపివేసి మూడు రాజధానులంటూ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్న జగన్ పై వ్యతిరేకత విజయవాడలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా వుందన్నారు. ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల రూపాయలు పెండింగ్ లో వుందన్న విషయం విస్మయానికి గురి చేస్తుందన్నారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేయటంతో నిర్మాణ రంగం తీవ్రంగా నష్టపోయింది. భవననిర్మాణ కార్మికులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో నిర్మాణరంగం కుదేలైందని మూడు ముక్కలాటతో అమరావతి పనులు నిలిపివేయడంతో కార్మికులు పొట్ట చేత పట్టుకుని పొరుగు రాష్ట్రాలకి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఐదేళ్ల పాలనలో నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసి పైశాచిక ఆనందం పొందాడన్నారు. నిర్మాణరంగం కుదేలవడం వలన బిల్డర్లు డీలాపడిపోయారని కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. టీడీపీ హయాంలో కళకళలాడిన నిర్మాణరంగం ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే తిరిగి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని



ప్రకటించారు. రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం జరిగి రాష్ట్ర అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి అయితే విజయవాడ కూడా చాలా త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా...సుజనా చౌదరితో కలిసి తోడుగా వుంటానని చెప్పారు. మే 8వ తేదీన ప్రధానమంత్రి రోడ్ షో విజయవాడ బందర్ లో వుంది..ఆ రోడ్ షోలో ప్రధానమంత్రి తోపాటు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. ఆ రోడ్ షో ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇక మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేయాలని..మీతోపాటు మీతోటి వారితో కూడా ఎన్డీయే అభ్యర్ధులకి ఓటు వేయించాలని కోరారు. అలాగే మీ కంపెనీల్లోని ఉద్యోగస్తులకు, స్నేహితులకు ఎన్డీయే కూటమి అధికారంలో రావటం ఎంత అవసరమో తెలియజెప్పాలన్నారు. ఇక సుజనా చౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకి కమలం గుర్తుపై, ఎంపి అభ్యర్థిగా కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అవగాహన లేకుండా, పరిపాలన ఎలా చేయాలో తెలియకుండా రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అమరావతి నిర్మాణం చేపట్టి వుంటే యువకులు ఉద్యోగాల కోసం పక్కా రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి వుండేది కాదన్నారు. జగన్ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తయారు చేశాడు..జగన్ ఓ తెలివైన దొంగ...ఈ ఐదేళ్లలో జగన్ ఏమి చేశాడని చెప్పటానికి ఒకటి లేదు. అమరావతి ని చంపేశాడు. పోలవ రాన్నినిలిపేశాడు..చెట్లు నరికించాడు. అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాడని మండిపడ్డారు. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి భవన నిర్మాణ కార్మికులకు బిల్డర్లకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమర్ధత, సామర్థ్యం లేని నాయకుడి కారణంగా రాష్ట్రంలో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు కేశినేని వెంకట్ , నారెడ్కో (%చీూ=ుణజుూ%) ప్రెసిడెంట్ మండవ సందీప్, క్రెడాయి (%జ=ుణాూ×%) రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.రమణారావు,క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రెటరీ రమేష్ అంకినీడు, బాయి(%దీూ×%) చైర్మన్ నాగమల్లేశ్వరరావు, ప్రెసిడెంట్ వంశీ, అసోసియేషన్ సభ్యులు పరుచూరి కిరణ్, ఆడిటర్ సుందర్ రెడ్డి, రామ కోటయ్య,రవి, సుబ్బారాయుడు, మహాలక్ష్మి గ్రూప్ సి.ఎమ్.డి. హరిచంద్రప్రసాద్ లతో విజయవాడ నగర్ బిల్డర్స్ అండ్ కాంట్రాక్టర్స్, బిల్డింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

## తూర్పు లో ఒక్క సారి అవకాశం ఇవ్వండి

### దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు ,మేజర్న్యూస్: తూర్పు నియోజక వర్గం లో డివిజన్ లోని ప్రతీ గడప లో మహిళలు జగన్ ప్రభుత్వం పై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 16వ డివిజన్ లో జరిగిన అభివృద్ధి పై ప్రజలకు వివరించాంఅన్నారు. రూ. 75 కోట్ల తో సంక్షేమ పథకాలు ఈ డివిజన్ లో



అందించాం తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందించడం లో విజయం సాధించిన జగన్ ప్రభుత్వం మే అనేక పథకాలు ప్రజలకు చెరువయ్యాం. ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాం జగన్ ప్రభుత్వం కి మరోసారి అవకాశం ఇస్తామని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్ రెడ్డిని సాగనంపాలి

కంచికచర్ల మే 6 మేజర్ న్యూస్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్ రెడ్డిని సాగనంపాలని ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి అంటూ తెదేపా జనసేన నాయకులుసోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని 17 వార్డులో స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి మూడు ముక్కలుగా విభజించి పరి పాలన చేయాలని చూస్తున్న జగన్ రెడ్డిని రాష్ట్ర నుంచి పారా దొలాలని పిలుపునిచ్చారు మన ఎన్డీఏ కూటమి నందిగామ నియోజకవర్గ అభ్యర్థిని తంగిరాల సౌమ్యతో పాటు పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ లను గెలిపించాలని కోరారు మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి గుత్తారత్నంగుత్తా ఓంకార్ గుర్రం రామకృష్ణ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు రాష్ట్ర బీసీ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు బుడ్డి మల్లికార్జునరావు జనసేన నాయకులు నాయన సతీష్ తోట ఓంకార్, నల్ల నాగుల అరుణ షేక్ మున్ని మస్తాన్ బుడ్డి సురేష్ వనపర్తి వెంకటేశ్వరరావు టిడిపి జనసేన కార్యకర్త నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## జగన్ పెత్తందారి పాలనపై అంతా విసిగిపోయారు

### టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ, మేజర్న్యూస్: జగన్ పెత్తందారి పాలనపై రాష్ట్ర ప్రజలే కాదు...ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారని, అందుకే రాష్ట్రాభివృద్ధిని, రాష్ట్ర భవిష్యత్తుని కాంక్షిస్తూ టిడిపిలోకి వస్తున్నారని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్ బాప్టిస్టు నగర్ కి చెందిన వైసిపి నాయకులు డాక్టర్ కటికల సృజన, డాక్టర్ కటికల మనోజ్, దాసరి సందీప్, కొదమల వరుణ్ సోమవారం కేశినేని శివనాథ్ సమక్షంలో టిడిపి లో జాయిన్ అయ్యారు. వీరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. అందరూ ఓటు వేసే విధంగా చూడాలన్నారు. మిగిలిన ఈ ఐదు రోజులు ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు అందించబోయే సంక్షేమ పథకాలు వివరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇత్తడి చార్లెస్,ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, 35వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ బుదాలి నందకుమారి, తెలుగుదేశం నాయకులు నరసింహా చౌదరి, డాక్టర్ సంకె విశ్వనాథం పాల్గొన్నారు.



# మహిళలు రాబోయే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి

**-చంద్రన్న విజన్ కు అందరూ మద్దతు పలకాలిలి**
**-తెదేపా సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసాలి**
**మడిచర్ల గ్రామం ఎన్నికల ప్రచారంలో యార్లగడ్డ జ్ఞానేశ్వరి**

హనుమాన్ జంక్షన్, మే 6, మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, బాపులపాడు మండలం, మడిచర్ల గ్రామంలో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం



గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి ముందుగా స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మోసకార సంక్షేమం అమలు చేస్తూ అన్ని ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. నారా చంద్రబాబునాయుడు గొప్ప విజన్ ఉన్న నాయకుడని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. నిరుపేదలకు మరియు మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పెరిగిన ధరల భారం నుండి ఉపశమనం కలిగే విధంగా రూపకల్పన చేశారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని భరోసానిచ్చారు.రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును, గాజుగ్లాసు గుర్తుకు ఓటువేసి బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలశౌరిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, దేవినేని సత్యనారాయణ, మోటూరు శ్రీనివాసరావు, పిడికిటి రాంబాబు, అజ్మీరా సూర్యనారాయణ, భుక్యా రాముడు, లావూరి చంద్రం, కంపసాటి రాజారావు, పటాపంచల గోపి, ఉమ్మడి పండు, కంపసాటి బాలయేసు మరియు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులకు అండగా ఉంటా: సామినేని

**-2019 లో లాగానే మరోసారి సహకరించండి.**
**-మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**
**-కృష్ణానదిపై 60 కోట్లతో బ్రిడ్జి నిర్మాణంతో పట్టణ వ్యాపార రంగం మరింత అభివృద్ధి**

జగ్గయ్యపేట, మే 6, మేజర్ న్యూస్: 2019 ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి తన విజయానికి కృషి చేసిన జగ్గయ్యపేట పట్టణ వ్యాపారస్తులు మరోసారి తనకు సహకరించాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను కోరారు.

సోమవారం ఉదయభాను, యువ నాయకులు వెంకటకృష్ణ ప్రసాద్ పట్టణంలోని పాతపేట గద్ద, బంగారు కోట్ల సెంటర్, కన్యాకుమారి పాన్ షాప్ కూడలి, నెహ్రూ చౌక్ తదితర మార్గాల్లోని ప్రతి షాపు కు వెళ్లి ఓట్లను



అభ్యర్థించారు. వ్యాపారస్తులకు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా కేశినేని నాని కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఉదయభాను కోరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కృష్ణా నదిపై 60 కోట్ల రూపాయలతో నిర్మించే ముక్త్యాల, మాదిపాడు బ్రిడ్జి వల్ల జగ్గయ్యపేట పట్టణం వ్యాపార రంగంలో మరింతగా విరాజిల్లుతుందని తెలిపారు. బ్రిడ్జి పూర్తయితే గుంటూరు, పల్నాడు జిల్లాలకు వెళ్లాలంటే ప్రయాణ భారం బాగా తగ్గుతుందన్నారు. అంతేకాకుండా వ్యాపార రంగం మరింత విస్తృతం అవుతుందని చెప్పారు. మరొకసారి అవకాశం ఇస్తే జగ్గయ్యపేటను ఉమ్మడి కృష్ణ జిల్లాలోనే మోడల్



నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అలాగే పట్టణంలో ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు చేశామని జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వరకు నూతన రోడ్డు ఏర్పాటు చేశామని, పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఊర చెరువు అభివృద్ధి పరుస్తున్నామని, అలాగే పట్టణంలోని పలువురు యువతీ యువకులు ఉద్యోగం నిమిత్తం హైదరాబాదు వెళ్లి వచ్చే వారి కసం

జగ్గయ్యపేట నుండి సరైన బస్సు వసతి లేకపోవడంతో హైవే బస్టాండ్ నిర్మాణం చేపట్టామని దీని ద్వారా ప్రయాణం అనుకూలంగా ఉండేందుకు



అన్ని చర్యలు తీసుకుంటున్నామని, విజయవాడ నుండి అర్ధరాత్రి రావాలన్నా, అలాగే హైదరాబాదు నుండి అర్ధరాత్రి రావాలన్నా హైవే బస్టాండ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీంతో పాటుగా జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలను ఎంతో అభివృద్ధి చేశామని కార్పొరేట్ హాస్పిటల్కు దీటుగా తీర్చిదిద్దామని పరిశ్రమల వారి సహకారంతో దయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, గతంలో ఇద్దరు ముగ్గురు డాక్టర్లతో ఇబ్బందులు పడుతున్న హాస్పటల్లో ఇప్పుడు 8 మంది డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య సహాయం అందిస్తున్నారని అన్నారు. అలాగే కోవిడ్ టైంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా మొదటిసారి జగ్గయ్యపేటలోనే కోవిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఎంతోమంది కోవిడ్ బాధితులకు ఉచితంగా నాణ్యమైన ఆహారాన్ని అందించామని కోవిడ్ బారిన పడిన వారిని ఎంతోమందిని రక్షించామని అలాగే ఎంసీఎల్ వారి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఆక్సిజన్ ప్లాంట్ ను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని దీనివల్ల ఎంతో మంది ప్రాణాలు నిలిచాయని అన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృష్ణా జలాలను ఇంటింటికి పంపిణీ చేశామని అన్నారు. పేద ప్రజల శుభకార్యాల కొరకు స్టీల్ ప్లాంట్ వారి సౌజన్యంతో టౌన్ హాల్ ఏర్పాటు చేశామని, అలాగే టీటీడీ కళ్యాణ మండపాన్ని కూడా నిర్మించామని అన్నారు. మరోసారి మీరు ఆశీర్వదిస్తే పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

నందిగామ, మే 6, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా గత పది రోజులుగా నందిగామ మండలంలోని గ్రామాలలో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ ప్రతి గడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం



చేస్తున్నారు.విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అబ్యర్థి కేశినేని శివనాద్ చిన్ని, నందిగామ నియోజకవర్గ ఎం.ఎల్. ఏ అబ్యర్థి తంగిరాల సౌమ్య విజయం కోసం ప్రతి గడప గడపకు వెళ్లి కరపత్రాన్ని అందజేసి పూర్తిగా వివరిస్తున్నారు. సోమవారం నాడు అడవి రావులపాడు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకుల మరియు కార్యకర్తలతో కలిసి కాలనీలలో పర్యటిస్తూ గడప, గడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేసి సూపర్ సిక్స్ మేనిఫెస్టో ను వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భారీ జన సంద్రోహంతో మారుమోగిన గొల్లనపల్లి

గన్నవరం, మే 6, మేజర్ న్యూస్: భారీ జన సంద్రోహంతో మారుమోగిన గొల్లనపల్లి, ప్రచారంలో భాగంగా పడమట సురేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రాంతం, కులాలు, మతాలు చూడకుండా అన్ని వర్గాలకు సంక్షేమ



పలాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని వైసిపి పార్టీ ప్రతి కుటుంబానికి మంచి చేకూరేలా ఈ ప్రభుత్వం పని చేసిందని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు ఒకే ఒక్క డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ వల్లే సాధ్యమని రాబోయే రోజుల్లో వంశీ మోహన్ ని మనం గెలిపించుకోవాలని ఈనెల 13వ తారీఖున జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలకు నాయకులకు అభివాదం చేస్తూ ముందుకు ప్రచారం నిర్వహించిన డా వల్లభనేని వంశీ మోహన్ వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి.

## వీరులపాడు లో
## కాంగ్రెస్ అభ్యర్థి మందా వజ్రయ్య విస్తృత ప్రచారం

నందిగామ, మే 6, హైదర్ న్యూస్:నియోజకవర్గం వీరులపాడు మండలం లోని గుండెమాధవారం, పెద్దాపురం, అల్లూరు, బోడదా జమ్మవరం గ్రామాలలో సోమవారం నందిగామ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య విస్తృత ప్రచారం చేశారు.ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య కు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. నందిగామలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపిస్తే నందిగామ రూపురేఖలు మారుస్తామని హమీ ఇచ్చారు. సిపిఎం, సిపిఐ పార్టీ లు సహకారం తో మరింత అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు. నందిగామ నియోజకవర్గం కాంగ్రెస్



పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందా వజ్రయ్యకు ప్రజల నుండి మిశ్రమ స్పందన లభించింది.

## నందిగామలో భవన నిర్మాణ కార్మికుడు మృతి

నందిగామ, మే 6, మేజర్ న్యూస్:పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందారు. నందిగామ పట్టణంలో నివాసం ఉంటున్న భవన నిర్మాణ కార్మికుడు పాటిబండ్ల మదు (35) సోమవారం టాపీ పనికి వెళ్ళాడు. రెండవ అంతస్తు లో రేకులు షెడ్డుపై పని చేస్తుండగా సిమెంటు రేకు విరిగి కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన కార్మికుడు మదును నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అప్పటికి కార్మికుడు మదు మృతి చెందారు. మృతుడు మదుకు భార్య, కుమారుడు వున్నారు. మృతదేహాన్ని నందిగామ మార్చు రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కార్మికుడు మదు మృతదేహాన్ని నందిగామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రామస్వామి, గౌరవ అధ్యక్షులు పిఠాన్ మే స్త్రీ సందర్శించారు. మృతుడు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.